మరో రెండు రోజులు మోస్తరు వర్షాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 6 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో మరో రెండురోజుల పాటు తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.ఈ మేరకు పలు జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలర్ట్ ప్రకటించింది.

లోక్‌సత్తా 'సహాయనిధి' ఏర్పాటు

హైదరాబాద్, సెప్టెంబర్ 6(నమస్తే తెలంగాణ): వరద బాధితులకు అండగా నిలిచేందుకు లోక్‌సత్తా ఆధ్వర్యంలో సహాయనిధిని ఏర్పాటు చేసినట్లు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దాతలు యూపీఐ ద్వారా పంపే నగదును ఎస్‌బీఐ ఖాతా నంబర్ 62109367386, ఐఎఫ్ఎస్ఈ కోడ్ SBI0020072కు, చెక్కులను లోక్‌సత్తా పార్టీ, ఖైరతాబాద్ పేరిట అందజేయాలని కోరారు. విరాళం వివరాలను 98660 74025 వాట్సాప్ నంబర్‌కు పంపించాలని విజ్ఞప్తి చేశారు.

అలీ చెరువుపై హైడ్రామా

- ఆక్రమణలపై గతంలోనే పోలీసులకు నీటిపారుదలశాఖ ఫిర్యాదు
- ఎన్ఆర్ డెవలపర్స్‌కు చెందిన ముప్పాళ్ల వెంకటనర్సయ్యపై కేసు
- ఇప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోని అధికార యంత్రాంగం
- కూల్చివేతలపై రెవెన్యూ, నీటిపారుదల, పోలీస్‌శాఖల బంతాట

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, సెప్టెంబర్ 6 (నమస్తే తెలంగాణ)/ఇబ్రహీంపట్నం: రంగారెడ్డి జిల్లా మంచాల మండలం కాగజ్‌ఘట్ పరిధిలోని 25 ఎకరాల అలీ చెరువు ఆక్రమణల తొలగింపుపై ప్రభుత్వ శాఖలు చెప్తున్న సాకులు ఇవీ. కండ్ల ముందు ఎన్ఆర్ డెవలపర్స్ ఏకంగా చెరువును సగానికి పైగా ఆక్రమించి.. రిసార్ట్‌తో పాటు పెద్దఎత్తున విల్లాలను నిర్మిస్తున్నా ప్రభుత్వ శాఖలు తలో మాట చెప్తూ హైడ్రామా సృష్టిస్తున్నాయి. వాస్తవానికి అలీ చెరువు ఆక్రమణలపై ఈ ఏడాది ఏప్రిల్ 24న పోలీసులకు నీటిపారుదల శాఖ ఫిర్యాదు చేసింది. ఏఈఈ ఆర్ శారద మంచాల పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో.. 'చెరువు పరిధిలో ఎన్ఆర్ డెవలపర్స్‌కు చెందిన ముప్పాళ్ల వెంకటనర్సయ్య అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారు. తగిన చర్యలు తీసుకోండి' అని స్పష్టంగా పేర్కొన్నారు. ఈ మేరకు ఎఫ్ఐఆర్ (నెంబరు 110/2024) నమోదైంది. కానీ ఇప్పటివరకు అటువైపు యంత్రాంగం కన్నెత్తి చూడలేదు. చెరువు ఆక్రమణను అన్ని శాఖలు నిర్ధారిస్తున్నా కూల్చివేతలకు ఉపక్రమించకపోవటం రేవంత్ సర్కారు బుల్డోజర్ న్యాయం కొందరికే అనేది అక్షరాలా రుజువు అవుతున్నట్టు స్పష్టమవుతున్నది. బీహార్ అసెంబ్లీ బలపరీక్ష సమయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఇక్కడే క్యాంపు నిర్వహించడం, సీఎం రేవంత్‌రెడ్డి అక్కడికి వచ్చేందుకు అధికారులు ప్రభుత్వ నిధులతో రోడ్లు వేయడమంటే అలీ చెరువు ఆక్రమణ అనేది ప్రభుత్వ, అధికార యంత్రాంగం కనుసన్నల్లో జరిగిందనేది తేటతెల్లమవుతున్నది.

అలీ చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో ఎన్ఆర్ డెవలపర్స్‌కు చెందిన ముప్పాళ్ల వెంకటనర్సయ్య నిర్మాణాలు చేపట్టారు. నీటిపారుదల చట్టం-135ఎఫ్ ప్రకారం ఇది అక్రమం. అందుకే గతంలోనే పోలీసులకు ఫిర్యాదు చేశాం. రెవెన్యూ శాఖకూ లేఖ రాశాం. కానీ ఎవరూ స్పందించటం లేదు. – సురేఖ, నీటిపారుదల శాఖ డీఈఈ

నీటిపారుదలశాఖ ఎఫ్‌టీఎల్ నిర్ధారణపై ఎన్ఆర్ డెవలపర్స్ కోర్టును ఆశ్రయించింది. కోర్టు ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారించాలని చెప్పింది. నీటిపారుదలశాఖ ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారిస్తే తదుపరి మేం చర్యలు తీసుకుంటాం.
– అనంతరెడ్డి, ఇబ్రహీంపట్నం ఆర్డీవో

ఎన్ఆర్ డెవలపర్స్‌పై గతంలో నీటిపారుదలశాఖ ఫిర్యాదు చేసిన మాట వాస్తవమే. అప్పుడు ఎఫ్ఐఆర్ నమోదుచేశాం. కానీ కూల్చివేతలకు సంబంధించి రెవెన్యూశాఖ మాకు లేఖ రాయాలి. అప్పుడే మేం కూల్చివేతల సమయంలో బలగాలను పంపి, రక్షణ కల్పిస్తాం.
– బబ్యానాయక్, మంచాల ఇన్‌స్పెక్టర్

రియల్ సంస్థకే అధికారుల వత్తాసు

హైదరాబాద్‌లో యజమానులకు నోటీసులు కూడా ఇవ్వకుండా హైడ్రా, ఇతర శాఖలు నిర్మాణాలను కూల్చివేస్తుండగా.. అలీ చెరువు విషయంలో మాత్రం అధికార యంత్రాంగం ఎన్ఆర్ డెవలపర్స్‌కు వత్తాసు పలికే రీతిలో వ్యవహరిస్తుండటం అనుమానాలకు తావిస్తున్నది. హెచ్ఎండీఏ పరిధిలోని లేక్ ప్రొటెక్షన్ కమిటీ అలీ చెరువుతో పాటు 1500-1600 చెరువుల ఎఫ్‌టీఎల్‌ను శాస్త్రీయంగా గుర్తించి, మ్యాప్‌లు, సర్వే నంబర్లతో సహా అధికారిక వెబ్‌సైట్‌లో ప్రజలందరికీ అందుబాటులో ఉంచింది. ఇప్పుడు హైడ్రా కూడా దీనినే ప్రామాణికంగా తీసుకొన్నది. ఇందులో భాగంగానే ఖానామెట్‌లో సినీ నటుడు నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేసింది. కానీ అలీ చెరువు ఎఫ్‌టీఎల్ నిర్ధారణను ఎన్ఆర్ డెవలపర్స్ ప్రశ్నిస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. కోర్టు ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారించాలని చెప్పింది తప్ప అక్రమ నిర్మాణాలపై స్టే ఇవ్వలేదు. దీంతో నీటిపారుదల శాఖ మరోసారి అధికారికంగా ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారించే ప్రక్రియ నిర్వహిస్తే సరిపోతుంది. కానీ నీటిపారుదల శాఖ ఆ పనిచేయదు. రెవెన్యూ శాఖ సైతం మరోసారి ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారించాలంటూ బంతిని నీటిపారుదలశాఖ కోర్టులోకి నెడుతున్నది. కూల్చివేతలకు రెవెన్యూ శాఖ నుంచి లేఖ రావాలని పోలీస్‌శాఖ భీష్మించుకొని కూర్చున్నది. ఇలా ఎవరికి వారు బంతిని పక్కకు నెడుతూ అలీ చెరువు ఆక్రమణలపై ఈగ వాలనివ్వటం లేదనేది స్థానికుల ఆవేదన.

సరుకు వాహనాలకు జెండా ఊపిన పువ్వాడ, వద్దిరాజు

ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లోని మున్నేరు వరద బాధితులను ఆదుకునేందుకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పంపించిన నిత్యావసర సరుకుల వాహనాలను మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర జెండా ఊపి ప్రారంభించారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని బీఆర్ఎస్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు. – ఖమ్మం

వరద ప్రభావిత జిల్లాలు 29

జాబితాలో సిరిసిల్ల, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి మినహా అన్ని జిల్లాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 6 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా 29 జిల్లాలను వరద బాధిత జిల్లాలుగా ప్రకటిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు. ఇప్పటికే నాలుగు జిల్లాలను వరద ప్రభావిత జిల్లాలుగా ప్రకటించి వెంటనే సహాయ పునరావాస చర్యలు చేపట్టేందుకు ఆయా జిల్లా కలెక్టర్లకు నిధులు విడుదల చేశామని వెల్లడించారు. మిగిలిన 25 జిల్లాలకు రూ.3 కోట్ల చొప్పున విడుదల చేస్తామని చెప్పారు. శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో వర్షాలు వరదల వల్ల ఏర్పడ్డ నష్టాలపై, చేపట్టాల్సిన పునరావాస కార్యక్రమాలు, అందించాల్సిన సహాయం, పునర్నిర్మాణ కార్యక్రమాలపై ముఖ్యమంత్రి అధ్యక్షతన సోమవారం ఉన్నత స్థాయి సమావేశం ఉంటుందని, జిల్లాలవారీగా జరిగిన నష్టాలపై సమగ్ర నివేదికను అదే రోజు మధ్యాహ్నం లోగా సమర్పించాలని కలెక్టర్లను ఆదేశించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు రూ.2.5 కోట్లను అందజేస్తున్న జీఎంఆర్ గ్రూపు ప్రతినిధులు

సీఎం సహాయనిధికి ప్రముఖుల విరాళాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 6 (నమస్తే తెలంగాణ) : వరద బాధితులను ఆదుకోవడం కోసం సీఎంసహాయ నిధికి పలువురు ప్రముఖులు విరాళాలు అందజేశారు. సచివాయంలో సీఎం రేవంత్‌రెడ్డిని పలు కంపెనీలకు చెందిన ప్రముఖులు శుక్రవారం కలిసి విరాళాలు అందజేశారు. జీఎంఆర్ గ్రూపు రూ.2.50 కోట్ల చెక్కును అందజేశారు. కెమిలాయిడ్స్ కంపెనీ చైర్మన్ రంగరాజు, శ్రీచైతన్య విద్యా సంస్థలు, విర్కోఫార్మా, అపోలో హాస్పిటల్ జేఎండీ సంగీతారెడ్డి, ఆర్‌బీఆర్ ప్రాజెక్ట్ ఎండీ రాయల రఘు రూ. కోటి చొప్పున విరాళం అందజేశారు. ప్రొటెం మాజీ చైర్మన్ వెన్నవరం భూపాల్‌రెడ్డి రూ. 2 లక్షల విరాళం అందజేశారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆదర్శ్‌రెడ్డికి ఈ చెక్కులు ఇచ్చారు. రూ.లక్ష తెలంగాణకు, రూ. లక్ష ఆంధ్రప్రదేశ్‌కు అందజేయాలని సూచించారు.

దాతలు	విరాళం
జీఎంఆర్ గ్రూపు	రూ.2.50 కోట్లు
టీజీఎఫ్‌డీసీ	రూ.2 కోట్లు
ఆర్‌బీఆర్ ప్రాజెక్ట్	రూ.కోటి
కెమిలాయిడ్స్ కంపెనీ	రూ.కోటి
శ్రీచైతన్య విద్యాసంస్థలు	రూ.కోటి
విర్కోఫార్మా	రూ. కోటి
అపోలో హాస్పిటల్	రూ. కోటి
వెన్నవరం భూపాల్‌రెడ్డి	రూ. 2 లక్షలు

కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ కాళ్లు మొక్కుతున్న రైతు నర్సింహారావు

కేంద్రమంత్రి కాళ్లు పట్టుకున్న రైతు

ఖమ్మం జిల్లాలో శివరాజ్‌సింగ్ చౌహాన్, బండి సంజయ్ పర్యటన

ఖమ్మం/కూసుమంచి, సెప్టెంబర్ 6 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): వర్ష బీభత్సానికి సర్వస్వం కోల్పోయిన తమను ఆదుకోవాలని ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం కోక్యాతండాకు చెందిన హలావత్ నర్సింహారావు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ కాళ్లు పట్టుకుని ప్రాధేయపడ్డారు. కష్టాల్లో ఉన్న రైతులను అన్నివిధాలుగా ఆదుకోవాలని, రైతులు పుట్టెడు కష్టంలో ఉన్నారని కేంద్రమంత్రికి శోకతప్త హృదయంతో విన్నవించాడు. ఖమ్మం జిల్లాలో జరిగిన నష్టాన్ని శుక్రవారం ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించడానికి వచ్చిన కేంద్ర మంత్రులు శివరాజ్‌సింగ్ చౌహాన్, బండి సంజయ్ కూసుమంచి మండలం పాలేరు నవోదయ పాఠశాలలో రైతులతో మాట్లాడారు. ఈ క్రమంలో కోక్యాతండాకు చెందిన హలావత్ నర్సింహారావు తన గోడును వెల్లబోసుకున్నారు. నర్సింహారావును గుండెకు హత్తుకుని, అధైర్యపడొద్దని కేంద్రం అండగా ఉంటుందని చౌహాన్ భరోసా ఇచ్చారు.

నష్టాన్ని చూశాం.. ఆదుకుంటాం

ఖమ్మం జిల్లాలో వర్షం సృష్టించిన బీభత్సాన్ని కేంద్ర మంత్రులు శుక్రవారం పరిశీలించారు. కూసుమంచి మండలంలోని నాసుతండా, నర్సింహులగూడెం, పాలేరు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. రాష్ట్ర మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ రఘురాంరెడ్డి, కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ వారి వెంట ఉండి జిల్లాలో జరిగిన నష్టాన్ని వివరించారు. పాలేరు ప్రధాన కాలువకు పడిన గండిని కేంద్ర మంత్రులు పరిశీలించారు. ఖమ్మం, సూర్యాపేట, ములుగు, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో నష్టంపై ఫొటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర మంత్రులు తిలకించారు.

నష్టపోయాం.. ఆదుకోండి : సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 6 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలతో అపార నష్టం వాటిల్లిందని, తగిన సాయం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర మంత్రిని కోరారు. కేంద్ర మంత్రులు శివరాజ్‌సింగ్ చౌహాన్, బండి సంజయ్ శుక్రవారం సచివాలయంలో సీఎం రేవంత్‌తో భేటీ అయ్యారు. ప్రాథమిక అంచనాల ప్రకారం నష్టం రూ.5,438 కోట్లని సీఎం చెప్పారు.

నిబంధనలు సడలించండి

రాష్ట్రాలు వంద శాతం ఎన్డీఆర్ఎఫ్ నిధులు వినియోగిస్తేనే, శాశ్వత మరమ్మతు పనులకు ఎన్డీఆర్ఎఫ్ నిధులు వాడుకోవాలనే నిబంధనను సడలించాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. రెండు తెలుగు రాష్ట్రాలలో జరిగిన వరద నష్టాన్ని ఒకే తీరుగా చూడాలని, ఏపీ మాదిరిగానే తెలంగాణకూ కేంద్రం సాయం అందించాలని విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో డిప్యూటీసీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఆయిల్‌పామ్ రైతులకు గిట్టుబాటు ధర వచ్చేలా చూడాలని కేంద్రవ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్‌ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. కనీస మద్దతు ధర రూ.15వేలు ఉండేలా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. మరికొన్నింటిపై విన్నవించగా కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్టు తుమ్మల పేర్కొన్నారు.

ఎన్డీఆర్ఎఫ్ నిధులు వాడుకోండి

తెలంగాణ, ఏపీకి కేంద్రం సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6 (నమస్తే తెలంగాణ): వరదల వల్ల నష్టపోయిన తెలంగాణ, ఏపీలకు తక్షణసాయం అందించేందుకు కూడా కేంద్ర ప్రభుత్వానికి చేతులు రాలేదు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ నిధి (ఎన్డీఆర్ఎఫ్) నుంచి రెండు తెలుగు రాష్ట్రాలు రూ.3,448 కోట్లు తీసుకోవాలని కేంద్రం ఉచిత సలహా ఇచ్చింది. ఈ విధంగా తక్షణ సాయం అందించినట్టుగా కేంద్రం చెప్పుకుంటున్నది. ఆ నిధులను వాడుకునేందుకు ప్రక్రియను మొదలుపెట్టిన ట్టు వెల్లడించింది. ప్రస్తుతం రాష్ట్రాల వద్ద కేంద్రం వాటా కూడా ఉన్నదని తెలిపింది.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
దక్షిణ మధ్య రైల్వే యొక్క మిందరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

టెండర్ ప్రకటన నం.89/2024
తేది: 06-09-2024
స్టోర్స్ ఐటమ్‌ల సరఫరా
PUB/0884

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

దిగువ టెండర్లు ఆన్‌లైన్ ద్వారా విడుదల చేయబడినవి. టెండరుదారులు వెబ్‌సైట్ **www.ireps.gov.in**ను దర్శించి, వారి ఆఫర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చేయాల్సిందిగా కోరబడుతున్నారు. టెండరు వివరణ, పరిమాణం, బయానా, SDను వెబ్‌సైట్‌లో చూడవచ్చును.మాన్యువల్‌గా దాఖలు చేసిన ఆఫర్లు అంగీకరించబడవని గమనించగలరు. పోస్టు ద్వారా పంపిన ఆఫర్లు పరిశీలించబడవు. **టెండరు ముగింపు సమయం టెండరు గడువు తేదిన 14.30 గం.లు.** ''అన్ని దేశీయ ఆఫర్ల కొరకు EMD, **www.ireps.gov.in**లో లభించే విధంగా ఆన్‌లైన్ సిస్టమ్ ద్వారా మాత్రమే అంగీకరించబడతాయి.

టెండర్ నం.	సంక్షిప్త వివరణ
30241379	కోచింగ్ స్టాక్ కొరకు IRS సైడ్ బఫర్ క్యాస్టింగ్
45241072A	సీల్డ్ మెయిన్‌టెనెన్స్ ఫ్రీ వాల్యూ
38245001	బోగీ సెంటర్ పివోట్ బాటమ్
77241243	ఐఎస్ఒ డిజైన్ LNUXకు ఇన్‌సర్ట్ కార్బైడ్
25243459	పాంటోగ్రాఫ్ టైప్ Am 12 కంప్లీట్
66246518	ఫిల్టర్ ఎలిమెంట్ యొక్క సేకరణ
30241385	స్ప్రూ కప్లింగ్
81241419	లిక్విడ్ పెట్రోలియం గ్యాస్

గమనిక: టెండరు తెరచు గడువు తేదీలు: తేది:23-09-2024న క్ర.సం.01 నుండి 03, తేది:25-09-2024న క్ర.సం.04, తేది:30-09-2024న క్ర.సం.05 & 08.

సవరణ గడువు తేదీలు
టెండరు ప్రకటన నం.88/2024 తేది:30-08-2024. టెండర్ ప్రారంభ గడువు తేది: టెండర్ ప్రారంభ గడువు తేది తేది: 06-09-2024 క్ర.సం.01, తేది: 09-09-2024న క్ర.సం. 02 నుండి 04, తేది: 10-09-2024న క్ర.సం. 05 & 06, తేది: 17-09-2024న తేది: 07 & 08, తేది: 18-09-2024న క్ర.సం. 09 & 10, తేది: 19-09-2024న క్ర.సం.11, తేది: 20-09-2024న క్ర.సం. 12, తేది: 23-09-2024న క్ర.సం.13, తేది: 24-09-2024న క్ర.సం. 14, చదువుకోవలసిన గడువు తేది:13-09-2024న క్ర.సం.1, తేది: 17-09-2024న క్ర.సం.02, 18-09-2024న క్ర.సం. 03 నుండి 05, తేది: 19-09-2024న క్ర.సం.06, 20-09-2024న క్ర.సం. 07, 23-09-2024న క్ర.సం.08, తేది: 24-09-2024న క్ర.సం. 09 నుండి 11, తేది:30-09-2024న క్ర.సం. 12 & 13, 01-10-2024న క్ర.సం.14, 03-10-2024న క్ర.సం.15.

పైన తెలిపిన టెండర్లతోపాటు రూ. **50 లక్షల** కంటే తక్కువ విలువ గల ఇతర టెండర్లు కూడా ఉన్నాయి. వివరాల కోసం పై రైల్వే వెబ్‌సైట్ దర్శించండి.

ప్రిన్సిపాల్ చీఫ్ మెటీరియల్ మేనేజర్/ సికింద్రాబాద్

టెండరు నం. GTL-EM-21-2024-25, తేది: 06-09-2024
PUB/0885

దిగువ పనుల కోసం భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న **సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ నిర్వహణ/ గుంతకల్** వారు ఇ-టెండర్లు కోరుతున్నారు.

టెండరు నం.: GTL-EM-21-2024-25. **పని పేరు: గుంతకల్ డివిజన్ - (షెడ్యూలు-ఎ)** -1. (i) ధోన్-స్టేషన్‌లో ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంక్ - 1.00 లక్ష లీటర్ సామర్థ్యం గల GRP ట్యాంక్ యొక్క ఏర్పాటు మరియు (ii) బేతంచర్ల & పెండేకల్లు-ADEN-DHNE సబ్-డివిజన్ క్రింద స్టేషన్‌లో ప్రతి 50000 లీటర్ సామర్థ్యం గల GRP ట్యాంక్‌లు - విద్యుత్ ఏర్పాట్లు.
2. గుంతకల్ - SSC/W/WWW/GTL సబ్-డివిజన్ క్రింద GRP ట్యాంక్‌లు మరియు మెయిన్ పైప్‌లైన్ అరేంజ్‌మెంట్స్ మొ॥నవి ఏర్పాటుచేయుట - విద్యుత్ ఏర్పాట్లు.
3. గుంతకల్ - శిథిలమైన 1 లక్ష లీటర్ RCC ఓవర్‌హెడ్‌కు బదులుగా ట్విన్ లైన్‌లో కొత్త 1.00 లక్ష లీటర్ GRP ట్యాంక్ ఏర్పాటుచేయుట - విద్యుత్ ఏర్పాట్లు.
4. గుంతకల్ ప్రస్తుతమున్న GLR-5.00 లక్షల లీటర్ల సామర్థ్యానికి రీప్లేస్‌మెంట్, పైప్‌లైన్ అరేంజ్‌మెంట్స్ సహా 7.00 లక్షల లీటర్లకు సక్రమంగా సామర్థ్యాన్ని పెంచడం-విద్యుత్ ఏర్పాట్లు.
5. తిరుపతి: స్టేషన్‌లో 1.00 లక్ష లీటర్ సామర్థ్యం గల GRP ట్యాంక్ - ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంక్ ఏర్పాటుచేయుట మరియు (ii) పాకాల - ADEN/TPTY సబ్-డివిజన్‌లో స్టేషన్‌లోని 2.25 లక్షల లీటర్ల సామర్థ్యం గల RCC ట్యాంక్ మరియు (iii) ధర్మవరం - ADEN/ ATP సబ్ డివిజన్‌లో రన్నింగ్ రోమ్‌లో 50000 లీటర్ల సామర్థ్యం గల GRP ట్యాంక్ మరియు స్టేషన్‌లో 1.00 లక్ష లీటర్ సామర్థ్యం గల GRP ట్యాంక్- విద్యుత్ ఏర్పాట్లు.
(షెడ్యూల్-బి)- తిమ్మనచెర్ల యొక్క ట్రాక్ మెషిన్ నిర్వహణ కోసం శాటిలైట్ డిపో వద్ద ప్రస్తుతమున్న ట్రాక్‌మెషిన్ సూపర్ వైజర్స్ రెస్ట్ హౌస్‌లో ADEN/ IM/ GTL మరియు SSE/TM/ GTL కొరకు ఆఫీస్ రూముల యొక్క నిర్మాణం - విద్యుత్ ఏర్పాట్లు.

సుమారు విలువ: రూ. 99,74,179,82/-

బయానా: రూ. 1,99,500/-

ముగింపు తేది మరియు సమయం: 30-09-2024 న 15.00 గం.లు

టెండరు బిడ్డింగ్ మరియు ఇతర వివరాలకు http://www.ireps.gov.in కు లాగిన్ అవ్వండి. టెండరుకు సవరణ ఉన్నచో అది ఆన్‌లైన్‌లో మాత్రమే జారీచేయబడుతుంది.
గమనిక: ఈ ఇ-టెండరులో పాల్గొనుటకు/ బిడ్డు వేయుటకు టెండరుదారు DSC (డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికేట్) కలిగి ఉండాలి.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, మెయింటెనెన్స్, గుంతకల్.

టెండరు ప్రకటన నం.G/E.29/Tr
టెండరు ప్రకటన/12/2024-25
తేది: 05-09-2024
PUB/0886

దిగువ పనుల కోసం భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ ట్రాక్షన్/గుంతకల్ వారు ఇ-టెండర్లు కోరుతున్నారు.

టెండర్ నం: GNT-TRD-29-eTN-18-2024-25, **పని పేరు:** గుంతకల్ డివిజన్-గుంతకల్ డివిజన్‌లో 35 స్టేషన్ యార్డుల కొరకు TM సైడింగ్స్/బల్లాస్ట్ సైడింగ్స్/PQRS సైడింగ్స్ యొక్క విద్యుద్దీకరణ.

సుమారు విలువ: రూ. 3,52,68,519/-

బయానా: రూ. 3,26,400/-

టెండర్ నం: GTL-TRD-29-eTN-19-2024-25, **పని పేరు:** SW-1: గుంతకల్ డివిజన్-అమృత్ భారత్ స్టేషన్ పథకం క్రింద అనంతపూర్, మదనపల్లి, కదిరి మరియు పాకాల స్టేషన్స్‌లో పునరాభివృద్ధిని ప్రతిపాదించారు-OHE మోడిఫి కేషన్ పనులు. SW-II: గుంతకల్ డివిజన్- (i) GY-RU సెక్షన్‌లో రేగడిపల్లి మరియు వంగనూర్ మధ్య రైల్వే కి.మీ. 347/31-35 వద్ద పేవ్డ్ షోల్డర్‌తో 4-లేన్ ROBకు ప్రస్తుతమున్న 2 లేన్ ROB వెడల్పు చేయుటకు సంబంధించి OHEకు మోడిఫికేషన్ పనులు మరియు (ii) ఆదోని బైపాస్ రోడ్డుకు సంబంధించి GY-WD సెక్షన్‌లో నాగరూర్ మరియు ఆదోని స్టేషన్ల మధ్య 1x20.0m RCC గర్డర్ + 1x37.28m కాంపోజిట్ గర్డర్ +1x19.08m కాంపోజిట్ గర్డర్ +1x20.0m RCC గర్డర్ (C/C of exp.jt) యొక్క స్పాన్‌తో రైల్వే కి.మీ. 492/32 - 34 వద్ద టూలేన్ రోడ్డు ఓవర్ బ్రిడ్జ్ (ROB) యొక్క ప్రతిపాదిత నిర్మాణానికి సంబంధించి OHEకు మోడిఫికేషన్ పనులు.

సుమారు విలువ: రూ. 46,29,031/-

బయానా: రూ. 92,000/-

ముగింపు తేది మరియు సమయం: 27-09-2024న 15.00 గంటలు

గమనిక: 1. టెండరుదారులందరూ టెండరు డాక్యుమెంట్‌ను ఉచితంగా **www.ireps.gov.in** డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. టెండర్ బిడ్డింగ్ కొరకు మరియు ఇతర వివరాలకు **http://www.ireps.gov.in**కు లాగిన్ అవ్వండి ఏదేని సవరణ ఉంటే ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడును.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, ట్రాక్షన్, గుంతకల్

ఇ-టెండరు ప్రకటన నం. 01 నుండి 02, తేది: 03-09-2024
PUB/0887

భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (గతిశక్తి), గుంటూరు వారు IREPS పోర్టల్ **www.ireps.gov.in** ద్వారా దిగువ ఇ-టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం. 01: టెండరు టైటిల్: నంద్యాల (NDL) గూడ్స్ షెడ్స్ వద్ద సౌకర్యాల అభివృద్ధి-విద్యుత్ ఏర్పాట్లు.
టెండర్ రిఫరెన్స్ నం: GNT-GS-ELE-01-2024-25, తేది: 03-09-2024. **సుమారు విలువ రూ:** 1,44,29,067.88, **బయానా రూ:** 2,22,145,00.00, **టెండర్ ఫారం ధర (తిరిగి చెల్లించబడదు):** రూ. 0.

క్ర.సం. 02: టెండరు టైటిల్: మార్కాపూర్ రోడ్డు (MRK) గూడ్స్ షెడ్స్ వద్ద సౌకర్యాల అభివృద్ధి- విద్యుత్ ఏర్పాట్లు.
టెండర్ రిఫరెన్స్ నం: GNT-GS-ELE-02-2024-25, తేది: 03-09-2024. **సుమారు విలువ రూ:** 1,40,33,659.38, **బయానా రూ:** 2,20,200.00, **టెండర్ ఫారం ధర (తిరిగి చెల్లించబడదు):** రూ. 0.

ఇ-బిడ్లు ఆన్‌లైన్ దాఖలుకు చివరి తేది మరియు సమయం: 25-09-2024న 15.30 గంటల వరకు.

ఏదేని తదుపరి సమాచారం/సవరణ ఇ-పోర్టల్ **www.ireps.gov.in**లో మాత్రమే ప్రచురింపబడుతుంది.

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ గతిశక్తి, గుంటూరు
A1139

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి.

UDAY
ఉదయ్ జ్యూయలరీ ఇండస్ట్రీస్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: 2వ అంతస్తు, 3-6-307/1, 3-6-307/2, 3-6-308/1, హైదర్‌గూడ మెయిన్ రోడ్, సింపుల్ నేచురల్ సిస్టమ్స్, బషీర్‌బాగ్, హైదరాబాద్, తెలంగాణ-500004. ఫోన్: 040-48538411, ఇ-మెయిల్: info@udayjewellery.com; వెబ్‌సైట్: www.udayjewellery.com, CIN: L74900TG1999PLC080813

25వ వార్షిక సర్వసభ్య సమావేశం, రిమోట్ ఇ-ఓటింగ్ సమాచారం మరియు బుక్ క్లోజర్ ప్రకటన.
ఉదయ్ జ్యూయలరీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (కంపెనీ) యొ